# సోయిలేని కాంగ్రెస్‌ను బొందపెట్టాలి



జూలపల్లి : అబ్బాపూర్‌లో మాట్లాడుతున్న ధర్మపురి ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

- అబద్ధాల గ్యారెంటీలు నమ్మి ఆగంకావద్దు
- గెలిచిన వెంటనే 20 వేల మందికి దళితబంధు
- ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- అబ్బాపూర్, నిమ్మపల్లిలో ఎన్నికల ప్రచారం
- బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

జూలపల్లి, నవంబర్ 15: యాభై ఎండ్లు అధికారమిస్తే అభివృద్ధి చేసే సోయిలేని కాంగ్రెస్‌ను బొందపెట్టాలని ధర్మపురి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఇప్పుడు ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలంటూ అబద్ధాల హామీలతో ముందుకు వస్తున్న ఆ పార్టీ నాయకుల మాటలు నమ్మి ఆగం కావద్దని, తొమ్మిదిన్నరేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి తనను ఆదరించాలని విజ్ఞప్తిచేశారు. మండలంలోని అబ్బాపూర్, నిమ్మపల్లిలో బుధవారం ఈశ్వర్ ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. మహిళలు బతుకమ్మలు, బోనాలతో తరలివచ్చి డప్పు చప్పుళ్ల మధ్య ఈశ్వర్‌కు ఘన స్వాగతం పలికారు. బొట్టుపెట్టి మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓటేస్తే భవిష్యత్‌లో కష్టాలు తప్పవని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కుల వృత్తులకు జీవం పోసి ఆదుకున్న ఏకైక సీఎం కేసీఆరేనన్నారు. పదేండ్ల ప్రభుత్వ పనితీరు, అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చూసి మూడోసారి బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. ఎస్సీ వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా అమలు చేస్తున్న 'దళిత బంధు' నిరంతరంగా కొనసాగిస్తామనీ, అధికారం చేపట్టిన వెంటనే ధర్మపురి నియోజక వర్గంలో 20 వేల మందికి పథకం మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ముదిరాజ్‌లకు ఉచిత చేప పిల్లలు, రాయితీపై వాహనాలు, పరికరాలు అందించి భరోసా కల్పించామని తెలిపారు. నాడు చేతినిండా పని లేక చాలా మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారనీ, నేడు అట్లాంటి పరిస్థితి లేదన్నారు. ఉరిసిల్లను సిరిగల సిరిసిల్లగా మార్చిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. రైతు సంక్షేమం కోసం భారీ ప్రాజెక్టులు, ఉచిత కరెంట్, పంటల పెట్టుబడి, రైతు బంధు, రైతు బీమా అందించి వ్యవసాయ రంగాన్ని పండుగలా తీర్చిదిద్దామని వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కాగా నిమ్మపల్లిలో ఇటీవల పాము కాటుతో మృతి చెందిన చొప్పరి నర్సింగం కుటుంబాన్ని ఈశ్వర్ పరామర్శించి ఓదార్చారు. అలాగే బీజేపీ నుంచి అబ్బాపూర్ మాజీ సర్పంచ్ బొడిగె లక్ష్మీనారాయణతో పాటు దాదాపు 200ల మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి కొప్పుల ఈశ్వర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, ధర్మారం ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, మేడారం, పత్తిపాక సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకటరెడ్డి, సర్పంచ్ ఈర్ల మల్లేశం, ఎంపీటీసీ సభ్యులు దండె వెంకటేశం, తమ్మడవేని మల్లేశం, ధర్మారం ఏఎంసీ మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి,నాయకులు శాతళ్ల కాంతయ్య, పసునూటి శ్రీనివాస్, గాండ్ల చంద్రయ్య, జంగం సతీశ్, కచ్చు బీరయ్య, గన్ను మహేందర్‌రెడ్డి, నిట్టు కొమురయ్య, గన్ను నర్సింహారెడ్డి, భూమల్ల నరేశ్, గాండ్ల చంద్రమౌళి పాల్గొన్నారు.

# 65 ఏండ్లలో జరుగని అభివృద్ధి తొమ్మిదేండ్లలోనే చేసినం

- గత ప్రభుత్వాలు చేసిందేమీ లేదు
- స్వరాష్ట్రంలోనే అభివృద్ధి, సంక్షేమం
- మీ చెరువులు నిండినయి.. పంటలు పండినయి
- దేశంలో బీడీ పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- కోరుట్ల బీఆర్‌ఎస్ అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్




మెట్‌పల్లి రూరల్ : జగ్గసాగర్‌లో మాట్లాడుతున్న కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, పక్కన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 15: 'గతంలో రాష్ట్రాన్ని ఎన్నో పార్టీలు పాలించినా చేసింది శూన్యం. ప్రజలను గోసపెట్టినయి. కనీస అవసరాలు కూడా తీర్చలేదు. కానీ 65 ఏండ్లలో జరుగని అభివృద్ధి, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో కేవలం తొమ్మిదేళ్లలో జరిగింది. ఇవన్నీ మీ కండ్ల ముందే కనిపిస్తున్నాయని' కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. బుధవారం మెట్‌పల్లి మండలం జగ్గసాగర్, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, పాటిమీది తండా, ఏఎస్సార్ తండా, రంగారావుపేట, కేసీఆర్ తండా, మెట్లచిట్టాపూర్, విట్టంపేట గ్రామాల్లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం చేయగా, ఆయా గ్రామాల్లో సంజయ్‌కు మహిళలు, రైతులు, యువకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సమావేశాల్లో డా. సంజయ్ ప్రసంగించారు. స్వాతంత్ర్యం వచ్చిన నుంచి రైతు బంధు, 24 గంటల విద్యుత్ ఇవ్వాలన్న ఆలోచన ఏ ప్రభుత్వానికి రాలేదని, అది సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని చెప్పారు. నాడు వరదకాలువ ఎండిపోయి యువకులు క్రికెట్ ఆడుకున్నారని, నేడు అది జీవనదిలా మారిందని పేర్కొన్నారు. దీంతో గ్రామాల్లోని చెరువులన్నీ నిండుకుండలా మారి, 365 రోజులు నీటితో కళకళలాడుతున్నాయని చెప్పారు. ఆసరా పింఛన్లతో ముసలవ్వల ముఖాల్లో నేడు నవ్వులు విరబూస్తున్నాయని, వారు ఎవరి వద్ద చేయి చాపాల్సిన అవసరం లేకుండా ఉందన్నారు. దేశంలో బీడీ కార్మికులకు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని తెలిపారు. అలాగే గతంలో నీళ్లు మోసి మహిళల జబ్బలు వంగిపోయేవని, ఇప్పుడు ఇంటి వద్దకే మంచినీరు వస్తుందన్నారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే 2014 పీఎఫ్ కటాఫ్‌ను ఎత్తివేసి ప్రతి ఒక్క బీడీ కార్మికురాలికి పింఛను ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అలాగే విడతల వారీగా ఆసరా పింఛన్లను రూ. 5,016కు, వికలాంగ పింఛన్లను రూ.6,016కు పెంచుతామని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేపడుతామని, రైతుబీమా తరహాలో తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి రూ. ఐదు లక్షల బీమా సౌకర్యం కల్పిస్తామని వివరించారు. 'మేము చేసినవి.. చేయబోవి చెబుతున్నాం. ప్రతిపక్షాలు కేవలం ఓట్లు మాత్రమే అడుక్కోవడానికి వస్తున్నాయి. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని' సూచించారు. ఎన్నికలు రాగానే ప్రజలు ఆగం కావద్దని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులెవరూ స్థానికులు కాదని, తాను మెట్‌పల్లి బిడ్డనని తెలిపారు. 'మీ బిడ్డ కావాలా.. పరాయి బిడ్డ కావాలా' ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. కాగా, జగ్గసాగర్‌లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన సుమారు 50 మంది యువకులు, మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన మేర సంఘం సభ్యులు బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి డా. సంజయ్, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, రైతు సమన్వయ సమతి మండలాధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, సహకార సంఘాల అధ్యక్షులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



అర్పల్లి గ్రామంలో వీధివీధినా తిరుగుతూ ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

# కాంగ్రెస్ వస్తే పథకాలుండవు

- అన్నింటినీ ఆపుతది.. ఆగం చేస్తది
- కరెంట్ కష్టాలు అధికమైతయి.. మోటర్లు కాలిపోతయి
- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- వచ్చే ఏడాది నుంచి ఆసరా పింఛన్, రైతుబంధు సాయాన్ని పెంచుతాం
- కేంద్రం పెంచిన సిలిండర్ ధరను మనం దించుదాం
- జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్
- సారంగాపూర్ మండలంలో ప్రచారం

సారంగాపూర్, నవంబర్15: ''నాడు అధ్వానంగా ఉన్న తెలంగాణను సీఎం కేసీఆర్ తన పదేండ్ల పాలనలోనే బ్రహ్మాండంగా అభివృద్ధి చేశారు. అన్నివర్గాలకు అండగా నిలిచి కుటుంబాల్లో వెలుగులు నింపారు. ఈ సంక్షేమం, అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి కేసీఆర్ సర్కారు రావాల్సిందే. తప్పిపోయి ఒకవేళ కాంగ్రెస్‌కు ఓటేస్తే కరంటు ఉండదు. మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతయి. ప్రభుత్వ పథకాలు ఆగిపోతయి. మళ్లీ బతుకులు ఆగమైపోతయని. వాళ్లను నమ్మొద్దు' అని జగిత్యాల బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సారంగాపూర్ మండలం అర్పల్లి, లక్ష్మీదేవిపల్లి, ధర్మనాయక్ తండా, రంగపేట, ఒడ్డెరకాలనీ, నాగునూర్, లచ్చక్కపేట, పోచంపేట, కోనాపూర్, పెంబట్ల గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్‌కుమార్ మాట్లాడారు. కేసీఆర్ సర్కారు పేదల కోసం ఏమీ చేయలేదని కొందరు పెద్దలు మాట్లాడుతున్నారని, ఒకసారి పల్లెలు, పట్టణాలకు వెళ్లి ప్రభుత్వాసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాలు, గర్భిణులు బాలింతలు అందుకుంటున్న న్యూట్రిషన్ కిట్లు, కేసీఆర్ కిట్లు, ఆడబిడ్డల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి కింద రూ.లక్ష ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్, దివ్యాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు అందుతున్న పింఛన్, సీసీ రోడ్లు, తారు రోడ్లు, 24 గంటల నిరంతర కరంటు, సర్కారు బడుల్లో మౌళిక వసతులు, ఇంగ్లిష్ మీడియంలో చదువులు, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలు, కార్యక్రమాలను చూసి మాట్లాడాలన్నారు. పుట్టిన పిల్లల నుంచి పండు ముసలి దాకా అండగా నిలుస్తున్నామని వివరించారు. కాంగ్రెస్ హయాంలో రూ.200 ఉన్న పెన్షన్‌ను స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ రూ.2వేలకు పెంచారని, మరోసారి అధికారంలోకి వస్తే రూ.5వేలకు పెంచుతామని చెప్పారు. మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఉద్ఘాటించారు. ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ఆచరణ సాధ్యంకాని హామీలు ఇస్తున్నదని, నమ్మితే మోసపోవడం ఖాయమన్నారు. ఇంకా వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ మాత్రమే చాలు అంటున్నారని, వాళ్లు అధికారంలోకి వస్తే కాంగ్రెస్ కరంటు కాదు, కాలిపోయిన వ్యవసాయ విద్యుత్ మోటర్లే మనకు దిక్కవుతాయన్నారు. పథకాలు ఆగిపోతాయని, మళ్లీ పాత కథే అవుతుందని సూచించారు. సిలిండర్ ధరను కేంద్రం అమాంతం పెంచి పేదలకు భారం చేశారని, పెంచిన సిలిండర్ ధరలు తగ్గించాలని జిల్లా కేంద్రంలో ధర్నా చేస్తే ఇప్పుడు బీజేపీ జెండా పట్టుకొని తిరుగుతున్న వ్యక్తి.. అప్పుడు మోడీ డౌన్‌డౌన్ అంటూ నినదించిన వ్యక్తి అని స్పష్టం చేశారు. కానీ వచ్చే ఏడాది నుంచి సిలిండర్‌ను రూ.400కే అందిస్తామన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో తరుగు పేరుతో మిల్లర్లు చేస్తున్న మోసాలను ఆనాడే అడ్డగించానని, కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నా చేసుడు కాదు.. రైస్ మిల్లుల వద్ద ధర్నా చేద్దామని పిలుపునిస్తే ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు చప్పుడు చేయలేదని, రైస్ మిల్లర్లతో ములాఖత్ అయింది ఎవరో తెలుసుకోవాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. మరొకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. సమావేశాల్లో ఎంపీపీ కోల జమున, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, వైస్‌ఎంపీపీ సొల్లు సురేందర్, ప్రజాప్రతినిధులు కొండ శ్రీలత, భూక్య సంతోష్ నాయక్, ఏలేటి మమత, బెక్కెం జమున, పల్లపు వెంకటేశ్, వెంకటరమణ రావు, పల్లికొండ రమేశ్, పార్టీ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి తోడేటి శేఖర్ గౌడ్, విండో చైర్మన్లు ఏలేటి నర్సింహ రెడ్డి, గురునాథం మల్లారెడ్డి, మండల రైతుబంధు కన్వీనర్ కోల శ్రీనివాస్, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు ఉన్నారు.



అర్పల్లి గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్